విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com కర్నూలు, గురువారం 30, అక్టోబరు 2025

# ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయండి

**విశాలాంధ్ర-గుంతకల్లు:** ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బి.గోవిందు పిలుపునిచ్చారు. సీపీఐ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏఐటీయూసీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బి.గోవిందు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి ఎస్ గోపీనాథ్ వ్యవహరించారు. అనంతరం గోవిందు మాట్లాడుతూ 31 న జరగబోవు ఏఐటీయూసీ ఆవిర్భావ ఆవిర్భావ దినోత్సవానికి మున్సిపల్ కార్మికులు, మిల్లు హమాలీ కార్మికులు, పాత గుంతకల్ హమాలి కార్మికులు, తప్పకుండా హాజరై విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు టి సురేష్, జి ఈశ్వరయ్య, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ ఎండి గౌస్, సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్ ,సహకార్యదర్శి రామాంజనేయులు, సిపిఐ నాయకులు దాసరి శ్రీనివాసులు, మల్లయ్య, మిల్లు హమాలి నాయకులు మల్లికార్జున, శీన, హనుమప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితా సవరించాలి

**విశాలాంధ్ర-రాయదుర్గం :** రాయదుర్గం పట్టణములో ఉన్న పోలింగ్ బూతులు వారిగ డోర్ నెంబర్ల వారిగా గజిబిజిగా ప్రచురించిన ఓటర్ల జాబితాను సవరించాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా ఇంచార్జ్ వెంకటరమణ బాబు మున్సిపల్ కమిషనర్ దివాకర్ బాబు బుధవారం వినతి పత్రం సమర్పించారు. పట్టణ పరిధిలో 32 వార్డులకు సబంధించిన సరిహద్దులు వాటి బూతుల డోర్ నంబర్ల నుండి మరో డోర్ నంబర్ వరకు హద్దుల వార్డు సరిహద్దులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి వారము పోలింగ్ కేంద్రాల్లో బి ఎల్‌ఓలు విధిగా విధుల్లో ఉండేలా స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి తప్పులు లేని ఓటర్ల జాబితా తయారీకి యంత్రాంగము కృషి చేస్తూ 18 సం లు నిండిన యువతి యువకులు అందరూ ఓటరుగా నమోదు చేసుకొనేలాగా అవగాహన కల్పించాలన్నారు. పట్టణ ప్రాంతములో మరిన్ని పోలింగ్ కేంద్రాలు అందుబాటులో తీసుకొనివచ్చేలా చూడాలని కోరారు.

# సోత్రీయ భూములపై జీపీఏను రద్దు చేయాలి

### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున

**విశాలాంధ్ర-అనంతపురం రూరల్:** పాపంపేట గ్రామంలో భూములను భూ కబ్జాదారుల నుండి కాపాడుకుందాం, భూములపై అక్రమంగా చేసుకున్న జిపిఏను రద్దు చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సీపీఐ ఆధ్వర్యంలో భూముల రక్షణ ప్రచారం "కబ్జాదారుల నుండి భూములను కాపాడుకుం దాం రక్షించుకుం దాం" అనే నినాదంతో ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటా కరపత్రాలు పంచి, భూములపై జరుగుతున్న అక్రమాలను ప్రభుత్వం తక్షణమే అరికట్టాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. పాపంపేట ప్రాంతంలో జరుగుతున్న భూ అక్రమాలను నిరసిస్తూ.. ఈనెల 31వ తేదీన పాపంపేట జొన్న ఐరన్ మార్ట్ వద్ద సాయంత్రం 4గంటలకు పెద్ద ఎత్తున బహిరంగ సమావేశం నిర్వహించబడుతుందన్నారు. ఆ సమావేశానికి సీపీఐ జాతీయ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ హాజరవుతారని తెలిపారు. భూముల సమస్యలతో బాధపడుతున్న ప్రజలంతా ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పి.రామకృష్ణ , సీపీఐ రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి ఎం.రమేష్, అనంతపురం రూరల్ మండల కార్యదర్శి జి.నరేష్, మండల సహాయ కార్యదర్శి జి.దుర్గప్రసాద్, రాప్తాడు నియోజకవర్గ ఏఐవైఎఫ్ కార్యదర్శి ఏ.ధనుంజయ, తిరుపాల్‌నాయక్, శాఖా కార్యదర్శులు గోవింద్, అక్కులన్న, నరసింహులు, నారాయణ స్వామి, రాజు విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణదుర్గం మున్సిపల్ చైర్‌పర్సన్ రాజ్‌కుమార్ తొలగింపు

### విధి విరుద్ధంగా వ్యవహరించినందుకు ప్రభుత్వం చర్య

**విశాలాంధ్ర-కళ్యాణదుర్గం:** కళ్యాణదుర్గం మున్సిపాలిటీ చైర్‌పర్సన్ తలారి రాజ్‌కుమార్‌ను పదవి నుండి తొలగిస్తూ బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విధి విరుద్ధంగా ప్రవర్తించడం, చట్టబద్ధమైన బాధ్యతలను నిర్వర్తించకపోవడం వంటి కారణాలతో ఈ చర్య తీసుకున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి (జి) శాఖ జారీ చేసిన జి.ఓ.ఆర్.టి. నం.1194, తేదీ 29-10-2025 ప్రకారం చైర్‌పర్సన్‌గా రాజ్‌కుమార్ రెండు నెలల వ్యవధిలో రెండు కౌన్సిల్ సమావేశాలను జరపాల్సి ఉన్నా నిర్వహించలేదని, 2024 నవంబర్, డిసెంబర్‌ల్లోను, 2025 ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్‌ల్లోను కౌన్సిల్ సమావేశాలు జరగలేదని ప్రభుత్వం గుర్తించింది. కౌన్సిల్ సభ్యుల మూడో వంతు అభ్యర్థించిన ప్రత్యేక సమావేశాన్ని కూడా ఆయన ఏర్పాటు చేయలేదని ఉత్తర్వులో పేర్కొంది. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 22న ప్రభుత్వంచే షోకాజ్ నోటీసు జారీచేయగా, ఆయన 15 రోజుల్లో వివరణ ఇవ్వకపోవడంతో, అందుబాటులో ఉన్న ఆధారాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సెక్షన్ 60(1) ప్రకారం ప్రభుత్వానికి ఉన్న అధికారాన్ని వినియోగించి, చైర్‌పర్సన్ రాజ్‌కుమార్‌ను పదవి నుండి తొలగిస్తున్నట్లు ఉత్తర్వులో ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్‌కుమార్ తెలిపారు.

# నేడు మంత్రి పయ్యావుల ఉరవకొండలో పర్యటన

**విశాలాంధ్ర-ఉరవకొండ:** రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గురువారం ఉరవకొండ పట్టణంలో పర్యటించనున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఉదయం 9 గంటలకు స్థానిక మల్లేశ్వర స్వామి దేవాలయంలో పూజా కార్యక్రమంలో నిర్వహించి అనంతరం పట్టణంలోనే వివిధ కాలనీలో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన అడిగి తెలుసుకుంటారు. అభివృద్ధి పనులపై కూడా ఆయన సమీక్షించనున్నారు. లింగమన హళ్లినికి ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు త్రాగునీటి కేంద్రాన్ని ప్రారంభి స్తున్నట్లు మండల కన్వీనర్ కాద లూరు మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# పాపంపేట ప్రజలను భూకబ్జాదారుల నుండి కాపాడాలి

- సిపిఐ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం

**విశాలాంధ్ర-పెద్దవడుగూరు:** అనంతపురం రూరల్ మండల పరిధిలోని పాపంపేట ప్రజల భూములను భూ కబ్జా కొరుల నుండి కాపాడాలని కోరుతూ. బుధవారం సిపిఐ నగర సమితి కార్యదర్శి శ్రీరాములు, సహాయ కార్యదర్శి బి.రమణ నైత్వం లో కల్యాణ దుర్గం రోడ్డు నుండి పాపంపేట ప్రాతంలోని ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రం పంచుతూ మైక్‌లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ నగర కార్యదర్శి ఎస్.శ్రీరాములు మాట్లాడుతూ... గత కొన్ని నెలల నుండి శ్రీరాములు, వెంకట్ చౌదరి పేర్ల మీద రెవిన్యూ అధికారులు పొజిషన్ సర్టిఫికెట్లు ఇచ్చి వీలువైన భూములను కాసులకు కక్కుర్తి పడి ప్రజల భూములను కబ్జా దారులకు అండగా నిలిచారన్నారు. అడ్డుగోలుగా జి.పి. ఏ చేసి జిల్లా రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్లను సస్పెండ్ చేసి వారిపై క్రిమినల్ కేసులు పెట్టి శిక్షించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలో కివచ్చిన తర్వాత అనంతపురం, రాప్తాడు నియోజకవర్గంలో ప్రజలకు సంబందించిన ఆస్తులను అధికారం అడ్డు పెట్టుకొని దోచుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. పాపం పేట భూబాధితులతో సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ ఈనెల 31వతేదిన అక్కడ ఉన్న జొన్న ఐరన్ మార్ట్ దగ్గర సమావేశంలో అవుతారని తెలియజేసారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి.లింగమయ్య, బి.రమణ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జి.సంతోష్ జిల్లా సమితి సభ్యులు అలిపీరా, ఎలుట్ల నారాయణస్వామి, జె.రామాంజినేయులు, జయలక్ష్మి, వరలక్ష్మి నగర కార్యవర్గ సభ్యులు ఈడిగ ప్రసాద్,రాజు, బంగారు బాష, శ్రీనివాస్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ

### - రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

**విశాలాంధ్ర-ఉరవకొండ :** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ తెలిపారు అనంతపురం నగరంలోని రామ్‌నగర్‌లో ఉన్న మంత్రి క్యాంపు కార్యాలయంలో బుధవారం "ప్రజా దర్బార్" కార్యక్రమాన్ని మంత్రి నిర్వహించారు. వివిధ రకాల ప్రజా సమస్యలపై ప్రజలు, నాయకుల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు లాంటివని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేసి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్లడం జరుగు తోందన్నారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు, నాయకులు, ప్రజల సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించి, ఎలాంటి ఆలస్యం కాకుండా ప్రజా పరిష్కరించేందుకు తక్షణం చర్యలు తీసుకుంటామని తెలిపారు

## 1200 పడకల ఆసుపత్రిగా మారుస్తాం..

**విశాలాంధ్ర-అనంతపురం:** జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హెచ్చరించారు. బుధవారం ఉదయం ఆయన ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి ఓపీని, వార్డులను, ఫార్మసీను కూడా పరిశీలించారు. రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. చాలా విభాగాల్లో 9:30 అయినా వైద్యులు రాకపోవడంపె అసంతృప్తి వ్యక్తం చేశారు. మరోసారి వైద్యులు ఇలా సమయపాలన పాటించకపోతే చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్ ను ఆదేశించారు. 20 ఏళ్ల నుంచి ప్రభుత్వాసుపత్రి 560 పడకలగా మాత్రమే ఉండటం వలన ఇబ్బందులు వస్తున్నాయన్నారు. ప్రతిరోజు ఇన్ పేషెంట్లు 2 వేలు నుంచి 2,500 మంది, ఔట్ పేషెంట్లు 1200 మంది వరకు వస్తున్నా రన్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి కూడా తీసుకెళ్లామని అన్నారు. త్వరలోనే 1200పడకల ఆసుపత్రిగా మారుస్తామని స్పష్టం చేశారు. సూపర్డెంట్ సుబ్రహ్మణ్యం, డిప్యూటీ ఆర్ఎంఓ హేమలత, కోనంకి గంగారం, రత్నమయ్య పాల్గొన్నారు.

## మొదటి దశ పంటల పరిశీలన

**విశాలాంధ్ర-శెట్టూరు:** రబీ సీజన్లో పండించిన మండల పరిధిలో చెర్లోపల్లి గ్రామంలో వేరుశనగ, కంది ఉలవ మొక్కజొన్న, టమోటా, రోజాపూలు పంటలను కేవీకే కోర్డినేటర్ చెన్న రాయుడు,సైంటిస్ యుగంధర్ ఏడిఏ ఎల్లప్ప,పంటలను పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ వేరుశనగ ఆకు మడతకి కోరిజన్ 90 ఎంల్ ఒక ఎకరానికి, మొక్కజొన్నను ఆకులు అధిక వర్షాలకు పసుపుగా మారినందుకు నత్రజని లోపం ఉన్నందున వీరి యూరియా బస్తా ఎకరానికి వేసుకోవాలని సూచించారు వ్యవసాయ అధికారి వాసుకి రాణి, విలేజ్ అగ్రికల్ అసిస్టెంట్ మంజునాథ్ పాల్గొన్నారు.

## కార్యకారిణి సభ్యత్వానికి నామినేషన్

**విశాలాంధ్ర-డి.హీరేహాళ్:** మండలంలోని బళ్లారి జిల్లా కార్యనిరత పత్రకర్త జిల్లా ఉపాధ్యక్ష స్థానానికి నామినేషన్లు సంఘానికి ఎన్నికలు జరుగుతున్నాయి. 29వ తేదీన నామినేషన్ల సమ్మేళనం చివరి రోజు 30న నామినేషన్ క్యామరమన్ హెచ్.శివ నామినేషన్ దాఖలు చేశారు.

## ఆరోగ్యాన్ని కాపాడుకోండి..

**విశాలాంధ్ర-కుందుర్పి :** కళ్యాణదుర్గం మండలం గోళ్ళ గ్రామంలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసారు శ్రీధర్, ముదినాయన పల్లి పిహెచ్‌సి వైద్యాధికారి విజయేంద్ర, మలేరియా సబ్ యూనిట్ అధికారి తిరుపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యపరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని, క్షయ మలేరియా డెంగీ, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను గ్రామ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ చెన్నమ్మ, సూపర్వైజర్ భాగ్యమ్మ, ఏఎన్ఎం దీప, సుశీల, పాల్గొన్నారు.

## శక్తి టీంతో అవగాహన కార్యక్రమం

**విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్:** స్థానిక వివేకానంద ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో పట్టణ సీఐ హరినాథ్‌బాబు ఆదేశాల మేరకు విద్యార్థిని విద్యార్థులకు శక్తి టీం హెడ్ కానిస్టేబుల్ కేసి హక్కుల, మహిళా కానిస్టేబుల్ స్వాతి, విద్యాధర్‌లు బాల్య వివాహాల అనర్థాలు, ఫోక్సో యాక్ట్ హెల్ప్‌లైన్ ఉపయోగాలు ఏంటి, గుడ్‌టచ్ బ్యాడ్‌టచ్ తదితర వాటిపై అవగాహన కల్పించారు. సమస్యలలో ఉన్నప్పుడు 100 డయల్ ఉపయోగాలు వివరించారు. కార్యక్రమం లో కళాశాల కరస్పాండెంట్ సంగప్ప, నరసింహ చారి, హెడ్మాస్టర్ విశ్వనాథ్, తిప్పే స్వామి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రత్యక్ష పని విద్యను ఉపయోగించుకోండి

**విశాలాంధ్ర-బొమ్మనహాళ్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాఠశాల విద్యార్థులకు చదువులతో పాటుగా ప్రత్యక్ష పని విద్యలో కుట్లు అల్లికలు పెయింటింగ్ వంటి స్థానిక వృత్తులను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అందులో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల విద్యార్థులకు కుట్లు అల్లికలపై పాఠశాలలో ఉపాధ్యాయురాలు సుధా ట్రైనింగ్ ఇచ్చారు. విద్యతోపాటు గ్రామంలోని స్థానిక పరిశ్రమలను పరిశీలన చేయించడం ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు.

## ఎకరాకు రూ.25వేలు ఇవ్వాలి

**విశాలాంధ్ర-గుత్తి :** లచ్చానుపల్లి గ్రామం వద్ద వైసీపీ ఐటీ విభాగం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు వై రాజశేఖర్ రెడ్డి నష్టపోయిన రైతులకు ఎకరాకు 25వేల రూ. నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంటలులేక ఇప్పటికే కుదేలైన రైతులకు తుఫాను రూపంలో నిండా ముంచినదని అన్నారు. పండ్ల తోటలకు ఎకరాకు రూ.50 వేలు చెల్లించాలన్నారు. ముఖ్యంగా కంది, వేరుశనగ, మొక్కజొన్న సద్ద, కొర్ర పంటలకు పూర్తిగా తుడిచిపెట్టుకొని పోయాయి వీటన్నిటికి గిట్టుబాటు ధర ఇవ్వాలని కోరారు. వైసీపీ నాయకులు హరినాథ్ రెడ్డి, మురళి గోపీనాథ్ రెడ్డి, పుల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# టెట్ నోటిఫికేషన్ నుండి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను మినహాయించాలి

### రీనోటిఫికేషన్ ఇవ్వాలి.. ఎస్‌టియు

**విశాలాంధ్ర-పెద్దవడుగూరు :** ప్రభుత్వ విడుదల చేసిన టెట్ నోటిఫికేషన్ నుండి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను మినహాయించి రీ నోటిఫికేషన్ విడుదల చేయాలని ఎస్‌టియు జిల్లా అధ్యక్షుడు ఎస్ రమణా రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. బదిలీల్లో బదిలీ పొందినప్పటికీ రిలీవర్లు లేక ఇంకనూ రిలీవ్ కాని ఉపాధ్యాయులను తక్షణమే రిలీవ్ చేయాలని ఆయన ప్రభుత్వన్ని కోరారు. బుధవారం శింగనమల మండలంలో ఎస్‌టియు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టిన సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ పి ఆర్ సి ప్రకటనకు ఆలస్యం అవుతున్న నేపథ్యంలో తక్షణమే ఐఆర్ 30 శాతం ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే కెజిబివిలలో పనిచేసే స్టాఫ్‌కు మినిమం టైమ్ స్కేల్ తప్పక వర్తింప చేయాలన్నారు.కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రామాంజనేయులు రాష్ట్ర కౌన్సిలర్ ఎన్.సురేష్ బాబు, ఎస్‌టియు జిల్లా నాయకులు టి.రామాంజనే యులు తదితరులు పాల్గొన్నారు.

# పిఎబిఆర్ కుడి కాలువ కింద చివరి చెరువు వరకు నీరందాలి

### అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత

**విశాలాంధ్ర బ్యూరో- అనంతపురం:** పిఏబిఆర్ కుడి కాలువ కింద ఈ సవంత్సరము చివరి చెరువు వరకు సాగు నీరు అందించాలని ఇరిగేషన్ అధికారులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు.మంగళవారం అనంతపురంలోని తమ క్యాంప్ కార్యాలయంలో పీఏబిఆర్ జలాశయం ఎస్ఈ, ఈఈ, ఏఈ తదితరులతో సమావేశం నిర్వహించారు. జలాశయంలోకి నీరు ఎంత మేర రావచ్చు.. ఎన్ని చెరువులకు నీరు అందించవచ్చన్నది ఆరా తీశారు. కుడికాలువ పరిధిలో రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాలు ఉన్న నేపథ్యంలో దానిపై సుదీర్ఘంగా చర్చించారు. తాడిమర్రి మండలంలోని చివరి చెరువు వరకు నీరందాలన్నారు. ప్రతి సవంత్సరం సాగునీరు వస్తుందన్న ఆశతో రైతులు పంటలు సాగు చేసి నష్టపోతున్నారన్నారు. లక్షల రూపాయల పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలకు నీరు అందక నష్టపోవడం సరికాదన్నారు. రైతులకు కచ్చితంగా నీరు అందిస్తామని చెప్పామని.. ఎట్టి పరిస్థితుల్లో నీరు అందించి తీరాలన్నారు. సుమారు 115 కిలోమీటర్ల మేర కాలువ ఉన్న నేపథ్యంలో నీరు సరిపోకపోతే.. ఈ కాలువకు సమీపంలో హంద్రీ-నీవా కాలువ ఉంటుందన్నారు. అక్కడి నుంచి లింక్ కాలువ ఏర్పాటు చేస్తే కింది ప్రాంతాలకు నీరు అందించవచ్చన్నారు. ఆ దిశగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

# విద్యార్థులు దేశ భవిష్యత్తుకు నాంది పలకాలి..

### -సిబిఐ మాజీ జెడి వివి లక్ష్మీనారాయణ

**విశాలాంధ్ర-రాప్తాడు:** తరగతి గదిలో తలరాతలు మార్చే శక్తిని గురువులు బోధిస్తారని, వాటిని ఆస్వాదించి భారతదేశ భవిష్యత్తుకు నేటి విద్యార్థులు నాంది పలకాలని సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లా రాప్తాడు మండలం గొల్లపల్లి సమీపంలో ఉన్న మాంటిసోరి ఎలిట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవారం విద్యార్థులకు మోటివేషనల్ స్పీచ్ ఇచ్చారు. పాఠశాల ఎండి కృష్ణ భరత్, కరస్పాండెంట్ కృష్ణ సమీరా, ప్రిన్సిపాల్ ప్రతాపరెడ్డిలు ఆయన చేత జ్యోతి ప్రజ్వలన చేయించారు. అనంతరం ఆయన విద్యార్థులకు భవిష్యత్తు దిశా నిర్దేశం చేశారు. ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను జ్ఞాన సముపార్జన చేసుకొని చదువును సమాజానికి అనుసంధానించేలా నేర్చుకోవాలన్నారు. పాఠశాల విద్య నుండే ఉన్నత స్థానానికి వెళ్లేలా లక్ష్యాలను నిర్దేశించుకోవాలన్నారు. వాటిని అధిగమించినప్పుడు తన వంతు సమాజానికి సేవ చేయడానికి మార్గం రూపొందించుకోవాలన్నారు. విద్యార్థులు గుణాత్మక, నైతిక విలువలను అలవర్చుకుంటే కార్యసాధకుడు అవుతారన్నారు. కృషి, పట్టుదలతో విజయం సాధించడానికి అవసరమైన ప్రణాళికలతో ముందుకెళ్తే సాధించడానికి సులువుతుందన్నారు. అనంతరం ఆయనను శాలువా మొమెంటోతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో రైతు మృతి

**విశాలాంధ్ర-తాడిపత్రి:** విద్యుత్ షాక్ తగిలి రైతు మృతి చెందినట్లు ఎస్సై రామాంజనేయులు రెడ్డి చెప్పారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యల్లనూరు మండలంలోని తిమ్మంపల్లి గ్రామానికి చెందిన లేట్ పత్తికొండ పెద్దన్న కుమారుడు పత్తికొండ పెద్దన్న, వయసు (72) అను వ్యక్తి తనకు ఉన్న 1.50 ఎకరముల పొలంలో వరి పైరుకు నీళ్లు పెట్టుటకు తన భార్యతోపాటుగా బుధవారం ఉదయం 10.00 గంటలకు వెళ్లి కరెంట్ పోలులో ఉన్న లైనుకు, మోటార్ వైరుని తగిలించే క్రమములో ప్రమాదవశాత్తు ఆకస్మాత్తుగా తన కుడి చేయికి కరెంట్ షాక్ తగిలి క్రిందపడి చనిపోయాడు. మృతుడికి భార్య, ఇద్దరు కొడుకులు, ఒక కూతురు సంతానము కలదు. అందరికి పెళ్లిళ్లు అయినవి. భార్య చంద్రమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు.

## క్లౌడ్ టెక్నాలజీ.. పరిష్కార మార్గాలు

**విశాలాంధ్ర-జేఎన్టీయూఏ :** క్లౌడ్ టెక్నాలజీ.. వేగవంతంగా పరిష్కార మార్గాలు సులువు చేస్తుందని వాల్‌టెక్ ఇండియా సిస్టం ప్రైవేట్ లిమిటెడ్ డెవలపర్ దిగువీటి హరినాథ్ రెడ్డి పేర్కొన్నారు. మిట్స్ కళాశాలలో కృత్రిమ మేధస్సు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ, క్లౌడ్ కంప్యూటింగ్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. పరిశ్రమలు, విద్య, ఆరోగ్య, ఆర్థిక వ్యవస్థ లో భవిష్యత్ అవసరాలకు తగ్గట్టుగా సాంకేతిక తోడ్పాటును అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ పి రామనాథన్, విభాగాధిపతి డాక్టర్ ఆర్ కల్పన, కోఆర్డినేటర్ కె చొక్క నాథన్, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీసుల విధులపై అవగాహన

**విశాలాంధ్ర-పెద్దవడుగూరు :** పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీసుల విధులపై విద్యార్థుల్లో అవగాహన కల్పించారు. ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో ఆయుధాల ప్రదర్శన నిర్వహించారు. పోలీసుల విధులు, వినియోగించే ఆయుధాలు, సాధనాలు, పరికరాల పనితీరును రికార్డుల నిర్వహణ గురించి విద్యార్థులకు వివరించారు. రిసెప్షన్ సెంటర్లు ఎస్హెచ్ఓ కార్యాలయం, విహెచ్ఎఫ్ సెట్, డయల్ 100/112, వివిధ రకాల తుపాకుల పనితీరు గురించి అవగాహన చేశారు. విద్యార్థి దశనుండే పోలీసుల విధుల పట్ల అవగాహన కలిగి ఉండడం భవిష్యత్తులో ఎంతో దోహదం చేస్తుందని సూచించారు. ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని పలు పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొని పోలీసుల సూచనలు స్వీకరించారు.

## ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం 32వ వార్డు కౌన్సిలర్

**విశాలాంధ్ర-తాడిపత్రి:** ప్రజా సమస్యల పరిష్కారమే తమ ధ్యేయమని 32వ వార్డు కౌన్సిలర్ మంగపట్నం లక్ష్మీదేవి, టిడిపి వార్డ్ ఇంచార్జ్ మంగపట్నం లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని 32వ వార్డు, శ్రీనివాసపురం కాలనీలో కౌన్సిలర్ మంగపట్నం లక్ష్మీదేవి కాలనీలో ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందుతున్నాయా లేదా అని, అలాగే కాలనీలో తాగునీరు, వీధిలైట్లు, మురుగునీరు ఏవైనా సమస్యలు ఉన్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్య ఉన్న ఎడల తక్షణమే తనకు తెలియజేస్తే, మున్సిపల్ అధికారులకు సమస్యను చేరవేసి పరిష్కారానికి కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు అరుణ, పక్షావలి, కౌన్సిలర్ విజయ్ కుమార్ మున్సిపల్ కమిషనర్ ఎస్.శివరామకృష్ణా, మున్సిపల్ ఏఈలు నాగేంద్ర, ఏకనాథ్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## మెరిసిన పోస్టల్ సబ్ డివిజన్

### అధిక ప్రీమియం సాధించి ప్రతిభ

**విశాలాంధ్ర-బెళుగుప్ప:** కర్నూల్ రీజియన్ పరిధిలోని కళ్యాణదుర్గం పోస్టల్ సబ్ డివిజన్ రాష్ట్రవ్యాప్తంగా అద్భుత ఫలితాలను సాధించింది. విజయవాడ సర్కిల్ ఆఫీస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 24 నుండి 26 వరకు జరిగిన బీమా సంకల్ప్ డ్రైవ్‌లో ఈ సబ్ డివిజన్ రూ.55 లక్షల ప్రీమియం సేకరించి సర్కిల్ స్థాయిలో ద్వితీయ స్థానం సాధించింది. ఇంత భారీ స్థాయిలో ప్రీమియం సేకరించడం సబ్ డివిజన్ ఏర్పడినప్పటి నుండి ఇదే మొదటిసారి కావడంతో, ఇన్‌స్పెక్టర్ కె.సి.ఆర్.ని విజయవాడలో జరిగిన సర్కిల్ ఎక్సలెన్స్ అవార్డ్స్ ఫంక్షన్‌లో చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ (సిపిఎంజి) బి.పి. శ్రీదేవి ఘనంగా సన్మానించారు. రాష్ట్ర స్థాయిలో కురుబునహళ్లి బిపిఎం సి. ముత్యాలు రాష్ట్రంలోని 9 వేలకుపైగా బ్రాంచ్ పోస్టాఫీసుల్లో ముందంజలో నిలిచారు. ఆయన ఒక్కరే రూ.10 లక్షలకుపైగా ఇన్సూరెన్స్ ప్రీమియం సేకరించి బిపిఎం విభాగంలో రాష్ట్రస్థాయి మొదటి స్థానం సాధించారు. ఈ విజయం నేపథ్యంలో ఆయనను కూడా సిపిఎంజీ బి.పి.శ్రీదేవి ఘనంగా సత్కరించారు.మెయిల్ ఓవర్సర్ తిమ్మరాజు తన పరిధిలో రూ.31 లక్షల ప్రీమియం సేకరించి రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం సాధించారు. బోయ మల్లికార్జున రూ.23 లక్షలు సేకరించి విశేష ప్రతిభ కనబరిచారు. వీరిని కూడా విజయవాడలో జరిగిన అవార్డ్స్ ఫంక్షన్‌లో సత్కరించారు. కార్యక్రమంలో అనంతపురం పోస్టల్ సూపరింటెండెంట్ కె.అమర్నాథ్, కర్నూల్ పోస్ట్‌మాస్టర్ జనరల్ డా.వెన్నం ఉపేందర్, అసిస్టెంట్ డైరెక్టర్ నాగ నాయక్ తదితర రాష్ట్రస్థాయి పోస్టల్ అధికారులు పాల్గొని విజేతలకు అభినందనలు తెలిపారు.

## 31న పశువుల సంత

**విశాలాంధ్ర-బెళుగుప్ప :** పశువులు, గొర్రెలు క్రయవిక్రయాల కోసం కళ్యాణదుర్గం మార్కెట్ యార్డ్‌లో ఈనెల 31, శుక్రవారం ఉదయం 7 గంటల నుండి ఏర్పాట్లు చేస్తున్నామని మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవి, వైస్ చైర్మన్ కోనంకి రాజశేఖర్ బుధవారం మార్కెట్ యార్డ్‌లో విలేకరుల సమావేశంలో వెల్లడించారు. దశాబ్దాల కిందట ఇక్కడ పశువుల సంత జరిగేదని అయితే కాలక్రమంలో కనుమరుగైందని గుర్తు చేశారు. ఎమ్మెల్యే సురేంద్రబాబు దృష్టికి సమస్యలు రావడంతో మార్కెట్ యార్డ్‌లో పశువులు, గొర్రెల సంత ఏర్పాటుకు ఆదేశాలిచ్చారని తెలిపారు. పావగడ, అనంతపురం, ఉరవకొండ ప్రాంతాలకు వెళ్లి ఇక్కడి రైతులు పశువులు, గొర్రెలు అమ్ముకోవాలని రవాణా ఖర్చులు తడిసి మోపెడవుతున్న నేపథ్యంలో స్థానికంగానే మార్కెట్ సదుపాయం కల్పిస్తున్నామన్నారు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కుబేర్ యాదవ్, ఇంచార్జ్ కార్యదర్శి శ్రీనివాసులు, పాల్గొన్నారు.

## త్యాగాలు మరువలేనివి

**విశాలాంధ్ర- పెద్దవడుగూరు:** పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాలలో భాగంగా బుధవారం సాయంత్రం యాడికి మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ ఆవరణలో ఎస్ ఐ వెంకటరమణ తన సిబ్బందితో కలిసి ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఆటో డ్రైవర్లు స్థానిక ప్రజలతో కలిసి పోలీసుశాఖ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి సేవల ప్రాముఖ్యతను వివరించారు. పోలీసు అమరవీరులు ప్రజల భద్రత కోసం వారు చూపిన ధైర్యసాహసాలను ఎస్ఐ వెంకటరమణ వివరించారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గుడిసెలు తొలగించడం తగదు

**విశాలాంధ్ర-కూడేరు:** కూడేరు మండలం బ్రాహ్మణ పల్లి సర్వే నెంబర్ 93లో అఖిల భారత రైతు కూలి సంఘము ఆధ్వర్యంలో పేదలు వేసుకొన్న గుడిసెలు తొలగించడం సరికాదని సిపిఐ. సిపిఎం. సిపిఐంఎల్. అన్నారు బుధవారం గుడిసెలు వేసుకొన్న ప్రదేశంలో వారు విలేకరుల తో మాట్లాడుతూ. పేద వానికి నిలువ నీడ కూడా దక్కే టట్లు కనిపించడం లేదన్నారు

## భారత రాజ్యాంగంపై పోటీలు

**విశాలాంధ్ర-కణేకల్లు:** మండలంలోని ఎరుగుంట గ్రామంలోని ఉన్నత పాఠశాలలో భారత రాజ్యాంగం మీద నిర్వహించిన పోటీలలో కనేకల్ మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎర్రగుంట స్కూల్లో చదివే హేమలత అనే అమ్మాయి మొదటి స్థానం విజయం సాధించింది. రమేష్ ఎంఈఓ.2, రాయదుర్గంభవాని శంకర్ ఎంఈఓ.2, కనేకల్, సనోవర్ భాష ఎంఈఓ.2, డి హీరేహల్, లక్ష్మన్న ఎంఈఓ.2, కనేకల్, సోమశేఖర్ ఎంఈఓ 2, గుమ్మగట్ట, వేణుగోపాల్ ఎంఈఓ.2, డి.హీరేహళ్, షరీఫ్ ఎంఈఓ పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

**విశాలాంధ్ర-గుమ్మగట్ట:** రాయదుర్గం కేటీఎస్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పత్యేక శిబిరంలో భాగంగా నేత్రపల్లి గ్రామంలో ప్రజలకు వివిధ రోగాల పట్ల జాగ్రత్త చెప్పారు. మురికి కాలువలు శుభ్రం చేసుకోవాలని లేకుంటే రోగాలు ప్రబలుతాయని ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 కార్యక్రమాధికారి జికోదండరాములు తెలియజేశారు. అలాగే మత్తు పానీయాలు సేవిస్తే ఆరోగ్యానికి హానికరమని చెప్పారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 30, అక్టోబరు 2025



# పార్నపల్లి డ్యాంకు 2 వేల టీఎంసీల నీటి విడుదల

## ప్రజలను అప్రమత్తం చేసిన తహసీల్దార్ భాస్కర్ రెడ్డి..

**విశాలాంధ్ర-తాడిమర్రి :** మండలంలోని పార్నపల్లి డ్యాం గేట్ నుండి భారీగా నీటిని దిగువకు విడుదల చేసిన సందర్భంగా తాడిమర్రి తహసీల్దార్ భాస్కర్ రెడ్డి బుధవారం పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు. డ్యాం గేట్ ద్వారా ఏకంగా 2000 టీఎంసీ నీటిని వదిలిన నేపథ్యంలో, నది, కాలువలు మరియు దిగువ ప్రాంతాలలో నీటి ప్రవాహం ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉంది. తహసీల్దార్ ఈ సందర్భంగా ప్రజలకు పలు కీలక సూచనలు చేస్తూ, దండోరా (భారీగా చాటింపు వేయడం) ద్వారా నాయనపల్లి మరియు దాడితోట, తురకవారిపల్లి గ్రామ ప్రజలను అప్రమత్తం చేశారు. జాగ్రత్తగా ఉండాలి ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు దూరంగా ఉండాలి.చేపలు పట్టకూడదు నది లేదా కాలువ ప్రాంతాలలో ఎట్టి పరిస్థితుల్లోనూ చేపలు పట్టడానికి వెళ్లరాదు. పశువులను దించకూడదు: రైతులు లేదా పశువుల కాపరులు తమ పశువులను నది లేదా నీటి ప్రవాహంలోకి దింపకూడదు. ఈతకు వెళ్లకూడదు యువకులు లేదా ఎవరైనా నీటిలో ఈత కొట్టడానికి ప్రయత్నించవద్దు. భద్రతా ఏర్పాట్లు ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణ చర్యలు చేపట్టారు. నిఘా గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ రెవెన్యూ సహాయకులు వారి పరిధిలోని ప్రాంతాలలో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు పరిరక్షణ స్థానిక పోలీసు సిబ్బంది వారి పరిరక్షణ మరియు భద్రతా చర్యలు చేపడుతూ, ప్రజలు నదీ ప్రాంతాలకు వెళ్లకుండా పర్యవేక్షిస్తున్నారు. తహసీల్దార్ విజ్ఞప్తి పార్నపల్లి డ్యాం దిగువన నివసించే ప్రజలు మరియు రైతులు అధికారులు చేసే హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలని, ఏదైనా అత్యవసర పరిస్థితులు ఏర్పడితే వెంటనే రెవెన్యూ లేదా పోలీసు అధికారులకు సమాచారం అందించాలని తహసీల్దార్ విజ్ఞప్తి చేశారు.

# కబ్జా చేసిన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలి

## సిపిఐ డిమాండ్...ధర్నా

**విశాలాంధ్ర-ముదిగుబ్బ:** గత వైసిపి ప్రభుత్వ కాలంలో ఆ పార్టీ నాయకులు ముదిగుబ్బ పట్టణం చుట్టుపక్కల కబ్జా చేసి అక్రమంగా పట్టాలు పొందిన ప్రభుత్వ భూములను తక్షణమే స్వాధీనం చేసుకొని ఇల్లు లేని నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఐ పార్టీ మండల నాయకులు బుధవారం ముదిగుబ్బ రెవెన్యూ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు, ఈ కార్యక్రమం సిపిఐ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగింది. వినతిపత్రాన్ని ఆర్ఐ భాస్కర్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ, "2019 నుంచి 2024 మధ్యకాలంలో వైసిపి నాయకులు కోట్ల రూపాయల విలువ చేసే భూములను కబ్జా చేసి, అధికారులతో కుమ్మక్కై నిబంధనలకు విరుద్ధంగా పట్టాలు పొందారు. ఈ కారణంగా పేదలకు ఇళ్ల స్థలాలు, స్మశానవాటికలు, ప్రభుత్వ అవసరాల కోసం స్థలాలు దొరక్కుండా పోయాయి" అన్నారు. దొరిగల్లు పొలంలోని సర్వే నెం. 1359లో నాలుగు ఎకరాలు 70 సెంట్లు, గుంజేపల్లి పొలంలోని సర్వే నెం. 826లో రెండు ఎకరాలు 4 సెంట్లు, అలాగే కస్తూరిబాయ్ స్కూల్ పక్కన ఉన్న సర్వే నెం. 1189/4లో ఒక ఎకరా ప్రభుత్వ స్థలం ం ఇవన్నీ వైసిపి నాయకుల అధీనంలో ఉన్నాయని ఆరోపించారు. ఈ భూములను తక్షణమే స్వాధీనం చేసుకొని పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే కస్తూరిబాయ్ కాలనీలో వైసిపి నాయకులతోపాటు కూటమి నేతలు కూడా అక్రమ నిర్మాణాలు చేపట్టిన ఫ్యూచర్ నీడ్స్ స్థలాలను స్వాధీనం చేసుకొని, ఆ స్థలాల్లో దేవాలయం, పాఠశాల వంటి సామాజిక నిర్మాణాలు చేయాలని సూచించారు. కలెక్టరుకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు తిప్పయ్య, ఈశ్వర నాయక్, రైతు సంఘం నాయకులు నాయుడు, ధాబా రామకృష్ణ, ఆ.దెబ్బ, ఎల్.వెంకట్రాముడు, భాస్కర్ నాయుడు, మధు, గంగులప్ప, వెంకటేశ్వర నాయక్, ప్రసాద్ నాయక్, కొండయ్య, శంకర, సరస్వతి భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అసెంబ్లీకి విద్యార్థి ఎంపిక

**విశాలాంధ్ర-ధర్మవరం:** రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన, ఎలాక్యూషన్, క్విజ్ పోటీలలో ధర్మవరంలోని సంజయ్‌నగర్‌లో గల బిఎస్ఆర్ బిఎస్ఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పి.జస్వంత్ విజయం సాధించి, రాష్ట్ర అసెంబ్లీకి ఎంపికయ్యారనిఇ పాఠశాల హెడ్మాస్టర్ మేరీ వరకుమారి తెలిపారు. నవంబర్ 26వ తేదీ అమరావతిలో జరగనున్న విద్యార్థి అసెంబ్లీలో పాల్గొంటారని ధర్మవరం ఎంఈఓలు రాజేశ్వరి దేవి, శ్రీగోపాల్ నాయక్ తెలియజేశారు. ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి,ముదిగుబ్బ మండల పాఠశాలల నుంచి ఈ పోటీల్లో విద్యార్థులు పాల్గొనగా విజయం సాధించిన టీ.జస్వంత్‌ను మండల విద్యాధికారులతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేరీ వర కుమారి, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఎస్.రవీందర్‌రెడ్డి, ప్రేమసాగర్, సుదర్శన, విజయ లక్ష్మి ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు. విద్యార్థి జస్వంత్ మాట్లాడుతూ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు ఈ రవీందర్ రెడ్డి సలహాలతో నేను ఈ విజయం సాధించానని అసెంబ్లీలో ధర్మవరం విద్యాభివృద్ధి, చేనేత సమస్యల గురించి ప్రస్తావిస్తానని తెలిపారు.

# మాలల సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్సీ గ్రీష్మ

**విశాలాంధ్ర-పుట్టపర్తి :** మాలలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ పేర్కొన్నారు. బుధవారం ప్రశాంతి నిలయంలోని శాంతిభవన్లో ఉన్న ఎమ్మెల్సీ కావలి గ్రీష్మను సత్యసాయి జిల్లా మాల మహానాడు నాయకులు, హెచ్ఆర్సీసీఐ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. అనంతరం సత్యసాయి బాబా చిత్రపటాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా బసంపల్లి గ్రామంలో నెలకొన్న మాలల స్మశాన వాటిక సమస్యపై మల్లికార్జున వినతిపత్రం అందజేశారు. పరిగి, సోమందేపల్లి, వివిధ ప్రాంతాల్లో మాలలకు సంబంధించిన భూ సమస్యలను పరిష్కరించాలని గ్రీష్మను కోరారు. పోలీస్ స్టేషన్లలో ఎస్సీ అట్రాసిటీ కేసులు పెడితే, కుల వివక్ష చూపుతూ అగ్రవర్ణాలతో మమేకమై తిరిగి వారిపైనే కౌంటర్ కేసులు పెట్టి చాలా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. జిల్లాలోనీ కొన్ని గ్రామాల్లో (వానవోలు) అగ్రవర్ణ కులస్తులు దళితులపై కుల వివక్ష చూపుతున్నారని వాటిని నివారించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ గ్రీష్మ తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మానవ హక్కుల పరిరక్షణ సంస్థ జిల్లా చైర్మన్ డాక్టర్ చెరుకూరి గంగులయ్య, మూర్తి, ఈశ్వర్ పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

**విశాలాంధ్ర-హిందూపురం :** పట్టణంలోని ఎంజీఎం మైదానంలో హిందూపురం తాలూకా సమితి సమావేశం తాలూకా కార్యదర్శి మారుతి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏఐటియుసి జిల్లా గౌరవాధ్యక్షులు బండి ఆనంద్ రాజు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్ కుమార్, కోశాధికారి డి.బాబు మాట్లాడుతూ ఈనెల 31వ తేదీన ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవం అన్ని ఏఐటీయూసీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. దేశంలో స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న ఏకైక కార్మిక సంఘం ఏఐటీయూసీ అని కొనియాడారు. కార్మిక వర్గానికి ఒక దిక్సూచి.. కార్మికుల హక్కుల సాధన కోసం కృషి చేస్తున్న ఏఐటియుసి 1920 సంవత్సరం అక్టోబర్ 31వ తేదీన బొంబాయి నగరంలో ఏర్పడిందని తెలిపారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కమల్ బాషా, ఏఐటీయూసీ మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు ముత్యాలప్ప, ఇంజనీరింగ్ విభాగపు నాయకులు రంజాని, గంగాధర్, నేతాజీ, ఆటో యూనియన్ పట్టణ కార్యదర్శి నౌషాద్, ఉపాధ్యక్షుడు అన్వార్, షబ్బీర్, అంజి, రఫిక్, గొల్లపల్లి వాటర్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి రాజు, సూపర్ ఏ కార్మిక సంఘం నాయకులు లక్ష్మీనారాయణ, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు కౌన్సిల్ సమావేశం

**విశాలాంధ్ర-ధర్మవరం:** ఈనెల 30వ తేదీన పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో గల కౌన్సిల్ సమావేశ భవనంలో అత్యవసర సమావేశం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ సాయికృష్ణ తెలిపారు. కౌన్సిలర్లు, కార్యాలయ అధికారులు సకాలంలో హాజరుకావాలని తెలిపారు.

# లారీ ఢీకొని చేనేత కార్మికునికి తీవ్ర గాయాలు

**విశాలాంధ్ర-ధర్మవరం:** పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద మంగళవారం రాత్రి టూవీలర్లో వెళుతున్న 60 సంవత్సరాలు వయసుగల కట్ట నాగ ముని పీఆర్టి సర్కిల్ నుండి కదిరికి వెళుతుండగా వెనుక వైపు వస్తున్న లారీ టూవీలర్ను ఢీకొన్నింది. దీంతో కట్టా నాగమునికి కుడికాలు విరిగిపోయింది. అతడిని ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక వైద్యం అనంతరం అక్కడి వైద్యులు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి పంపారు. భార్య తులసమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోవడం జరిగిందని సీఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు. కట్టా నాగముని చేనేత కార్మికుడిగా సాయినగర్లో నివసిస్తున్నాడు.

# ఆత్మనిర్భర్ భారత్ కరపత్రాల ఆవిష్కరణ

**విశాలాంధ్ర-ధర్మవరం:** భారతదేశాన్ని ఆత్మనిర్భరంగా, స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దడమే ప్రధాని మోదీ ప్రధాన లక్ష్యమని మంత్రి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హరీష్ బాబు అన్నారు. స్థానిక ఎన్డీఏ కార్యాలయంలో "ఆత్మనిర్భర్ భారత్ స్వయం సమృద్ధ భారత్" కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ స్థానికంగా తయారయ్యే ఉత్పత్తులను ప్రోత్సహించాలనీ, ఓకల్ ఫర్ లోకల్ అనేభావనను ప్రజల్లో మరింతగా విస్తరించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ చూపుతున్న దిశలో మన దేశం ఆత్మనిర్భరత వైపు దూసుకెళ్తోంది అన్నారు.

# అంతర్రాష్ట్ర దొంగల అరెస్టు

## పది తులాల బంగారం,1250 గ్రాముల వెండి స్వాధీనం

**విశాలాంధ్ర-పుట్టపర్తి:** పుట్టపర్తి సబ్ డివిజన్ పరిధిలో పలు కేసుల్లో నిందితులుగా ఉన్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను కొత్తచెరువు పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పి విజయ్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ బుక్కపట్నం, కొత్తచెరువు, పుట్టపర్తి పోలీస్ స్టేషన్ల పరిధిలో వరుస దొంగతనాల కేసులకు సంబంధించి పోలీసులు విచారణ చేపట్టి ప్రశాంతి నిలయం రైల్వే స్టేషన్ సమీపంలో ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. వారిలో ఒక బాల నేరస్తుని కూడా గుర్తించారు. నిందితుల వద్ద నుంచి పది తులాల బంగారం ,1250 గ్రాముల వెండి, ఒక కారు, ఒక ద్విచక్ర వాహనం, 5 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై రాష్ట్ర వ్యాప్తంగా 11 కేసులు ఉన్నట్లు తెలియజేశారు.ప్రకాశం జిల్లా తాళ్లూరు మండలం గంగవరం గ్రామానికి చెందిన వేణుగోపాల్ రెడ్డి, ఆదెమ్మ చిన్నం సాయి అనే నిందితులను అరెస్టు చేశామన్నారు. కేసు చేదించిన పోలీసులను డిఎస్పి ప్రత్యేకంగా అభినందించారు. కొత్తచెరువు సి ఐ మారుతి శంకర్ సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యాయామం ద్వారా శారీరక మానసికంగా దృఢత్వం

## ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

**విశాలాంధ్ర-కదిరి:** వ్యాయామం ద్వారా శారీరక మానసికంగా దృఢంగా ఉంటామని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం కదిరి పట్టణంలోని లోటస్ జిమ్ 8వ వార్షికోత్సవ సందర్భంగా జిమ్ కోచ్ రమేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో ప్రతి ఒక్కరూ వ్యాయామం చేయడం ద్వారా శారీరక మానసికంగా దృఢంగా ఉండడమే కాకుండా దీర్ఘకాలిక వ్యాధులు దరి చేరకుండా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చుని తెలిపారు. అనంతరం జిమ్

కోచ్ రమేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు

# అనధికార లేవుట్లను క్రమబద్ధీకరించుకోండి..

**విశాలాంధ్ర-కదిరి:** అనధికార లేవుట్లను క్రమబద్దీకరణ చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కె. కిరణ్ కుమార్ తెలిపారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో మాట్లాడుతూ వచ్చే ఏడాది జనవరి 23వరకు 50శాతం రాయితీతో ప్రజలు తమ అనధికార లేవుట్లను క్రమబద్ధీకరణ చేసుకోవాలని సూచించారు. మున్సిపల్ పరిధిలోని ప్రజలంతా ఎల్ఆర్ఎస్‌కు ముందుకు వచ్చి ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఎంపీపీ ఇద్దరు వైస్ ఎంపీపీలపై నెగ్గిన అవిశ్వాస తీర్మానం..

**విశాలాంధ్ర-రొళ్ల:** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ కవిత,వైస్ ఎంపీపీలు నాగరాజు,రత్నమ్మలపై పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది.మండలంలోని మొత్తం 11 మంది ఎంపీటీసీలు ఉండగా ఎంపీపీ ఇద్దరు వైస్ ఎంపీపీ లపై 8 మంది ఎంపీటీసీ సభ్యులు జిల్లా కలెక్టర్,జెడ్పీ సీఈవో,పెనుకొండ ఆర్డీవోలకు అవిశ్వాసం పెట్టాలని కోరుతూ ఈనెల 8న వినతి పత్రాన్ని సమర్పించారు బుధవారం ప్రొసీడింగ్ ఆఫీసర్ పెనుకొండ ఆర్డిఓ ఆనంద్ కుమార్ సమక్షంలో అవిశ్వాస తీర్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.వైకాపా ఎంపీటీసీలు నలుగురు ఇండిపెండెంట్ ఎంపీటీసీలు నలుగురు మొత్తం ఎనిమిది మంది ఎంపీటీసీలు హాజరై ఎంపీపీ ఇద్దరు వైస్ ఎంపీపీలను గద్దెదింపడానికి అవిశ్వాస తీర్మానానికి చేతులెత్తి మద్దతు తెలిపారు.ఈ విషయాన్ని జిల్లా పరిషత్ సీఈవో, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని తదుపరి ఎంపీపీని ఎన్నుకోడానికి ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేస్తుందని ఆ తరువాత కొత్త పాలక వర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు.

# శాస్త్రవేత్తల బృందం పర్యటన

**విశాలాంధ్ర-గుడిబండ:** మొంథ తుఫాన్ నేపథ్యంలో బుధవారం గుడిబండ మండలం రాళ్లపల్లి గ్రామ పంచాయతీలో సాగుచేసిన వరి, వేరుశెనగ, రాగి, మొక్కజొన్న, కంది, ఉలవ పంటలను వ్యవసాయ పరిశోధన స్థానం అనంతపురం శాస్త్రవేత్తలు భాస్కర రావు,లక్ష్మణ్ పరిశీలించారు.వరిలో కాండం తలుచు పురుగు ఆకు మడత పురుగు ను గమనించి నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ అనే మందు ఒక లీటర్ నీటికి ఒక గ్రాము కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు.అలాగే వాతావరణం మబ్బులు కమ్ముకొని ఉండటం వలన తెగుళ్లు వచ్చే అవకాశం ఉందని పొటాష్ ఎరువు ను ఒక ఎకరాకు 50 కేజీల పంటకు ఉపయోగించాలని సూచించారు. కందిలో కాయ ఈగ శనగపచ్చ పురుగు మారుక మచ్చల పురుగు ఆశించవచ్చని నివారణకు క్లోరిపైరిఫాస్ 2.5 మిల్లీలీటర్ లేదా అసిఫేట్ 1 గ్రాం నీటితో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు ఏమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రాం లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు.

# వైసీపీ కోటి సంతకాల సేకరణ

**విశాలాంధ్ర-ముదిగుబ్బ:** మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేటీకరించాలనే కూటమి కుట్రలకు చెక్ పెట్టేందుకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ముదిగుబ్బ పట్టణ 9వ వార్డులో మంగళవార సీనియర్ నాయకులు ఇందుకూరు నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ధర్మవరం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కదిరిసాని జయమ్మ, సర్పంచ్ లక్ష్మీదేవి చంద్రరాయుడు, వైస్ ప్రెసిడెంట్ చవ్వ లోకేశ్వర్ రెడ్డి, ముదిగుబ్బ మండల యూత్ నాయకుడు గోగుల మనోహర్, మహిళా విభాగం లక్ష్మీదేవి, బీసీ సెల్ శ్రీనివాసులు, ఎల్ఐసీ రామాంజనేయులు, పాతూరు ఆనంద్, గంగాధర్ పాల్గొన్నారు.

# వేతన సవరణ కమిషన్‌ను తక్షణమే అమలు చేయాలి..

**విశాలాంధ్ర-పుట్టపర్తి:** ఉద్యోగులకు వేతరణ సవరణ కమిషన్‌తక్షణమే అమలు చేయాలనిప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వినయ్ మోహన్,జిల్లా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా కేంద్ర కార్యాలయంలో జిల్లా సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు వినయ్ మోహన్, కార్యదర్శి సాంబ శివమ్మ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్షణమే పిఆర్సికమీషన్ వేయాలని, ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు చెల్లించాలని, పాత పెన్షన్ పునరుద్ధరణ చేయాలన్నారు. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ సభ్యత్వ నమోదు త్వరితగతిన పూర్తిచేయాలని, గ్రామ సచివాలయ ఉద్యోగులకు, స్టాఫ్ నర్సులకు అనుబంధ సంఘాలను ఏర్పాటు చేయనున్నామన్నారు. జిల్లా కార్యవర్గంలో ఖాళీగా ఉన్న స్థానాలను భర్తీ చేశారు. అన్ని తాలూకాల కార్యవర్గ అధ్యక్ష,కార్యదర్శులు పాల్గొన్నారు.

# మండల స్థాయి క్రీడలు ప్రారంభం

**విశాలాంధ్ర-హిందూపురం** మలుగూరు రెసిడెన్సి స్కూల్ నందు, ఆంధ్రప్రదేశ్ క్రీడ సమైక్య ఆధ్వర్యంలో బుధవారం అండర్ 14, అండర్ 17, బాయ్స్ అండ్ గర్ల్స్ క్రీడలు ఎంఈఓ గంగప్ప ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ శ్రీనివాసులు ఆతిథ్యం వహించారు. వాలీబాల్, కబడ్డీ, కోకో, చెస్, యోగ బ్యాడ్మింటన్ మొదలగు క్రీడలు జరిగాయి. నేడు డివిజనల్ స్థాయి పెనుగొండలో విజేతలు హాజరు కావాలని ఎంఈఓ గంగప్ప తెలిపారు. ఈ కార్యక్రమానికి పీడీలు సురేష్ కుమార్, రమేష్, నాగమణి, నాయక్ తదితరులు హాజరయ్యారు.

# అండర్-17 బ్యాడ్మింటన్‌లో జిల్లా స్థాయికి అఫ్రిద్ ఎంపిక..

**విశాలాంధ్ర-నంబులపూలకుంట:** మండలంలోని నాగార్జున హై స్కూల్ విద్యార్థి మహమ్మద్ అఫ్రిద్ జిల్లా స్థాయి అండర్-17 బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికయ్యాడు. బుధవారం కదిరిలో నిర్వహించిన ఎస్‌జిఎఫ్ నియోజకవర్గ స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో అద్భుత ప్రతిభ ప్రదర్శించి ఈ విజయాన్ని సాధించాడు.ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ నాగరత్నమ్మ మాట్లాడుతూ అఫ్రిద్ ఎంపిక పాఠశాలకు గౌరవకారణమని, అతని శ్రమ, క్రమశిక్షణ, కోచ్ మార్గదర్శకత ఈ విజయానికి దోహదం చేశాయన్నారు. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# 9న ప్రజా ఆత్మీయ సమావేశం

**విశాలాంధ్ర-రొద్దం:** ఎమ్మెల్సీ పోతుల సునీత పోతుల సురేష్ బీజేపీలో చేరిన సందర్భంగా ప్రజా ఆత్మీయ సమావేశం నవంబర్ 9న నిర్వహించాలని బిజెపి రాష్ట్ర పార్టీ నిర్ణయించింది. ఈ మేరకు పోతుల సురేష్ బుధవారం రొద్దం స్థానిక శ్రీ లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి సముదాయ భవన్ మండల బిజెపి శాఖ ఏర్పాటు చేసిన సమావేశంలో మండలంలో పార్టీ అభివృద్ధి తీసుకోవాల్సిన తగిన సూచనలను తెలియజేశారు. కార్యకర్తలు పాల్గొని ప్రజా ఆత్మీయ సమావేశం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# 100 కుటుంబాలు టిడిపిలో చేరిక..

**విశాలాంధ్ర-అమరాపురం:** హేమావతి పంచాయితీ కేంద్రంలో వైసిపి, కాంగ్రెస్, పార్టీకి చెందిన నాయకులు మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి ఆధ్వర్యంలో మాజీ టెంపుల్ చైర్మన్ నాగరాజు, రవీంద్ర వీరితోపాటు 100కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు, కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,యువ నాయకులు నారా లోకేష్, ఆధ్వర్యంలో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని పరిశ్రమలు రాష్ట్రానికి పరుగులు పెడుతున్నాయని దానివల్ల నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని, రైతులకు హంద్రీనీవా కాలువ ద్వారా సాగునీరు ఇస్తున్నారని, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలి ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని త్వరలో అమరాపురం మండలానికి హంద్రీనీవా జలాలు వస్తున్నాయని గ్రహించామన్నారు. ఇన్నేళ్లు వైసీపీలో ఉండి మమ్ములను నమ్ముకున్న ప్రజలకు న్యాయం చేయలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు, అందుకోసం తెలుగుదేశం పార్టీలో చేరి మా గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తామన్నారు.

# పలు కుటుంబాలు టిడిపిలో చేరిక

**విశాలాంధ్ర-కొత్తచెరువు:** ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ,సమక్షంలో మండల పరిధిలోని కొడవగానిపల్లి గ్రామంలో 31 కుటుంబాలు, వేములేటి పల్లి గ్రామంలో 25 కుటుంబాలు వైసీపీనీ వీడి టీడీపీ కండువా కప్పుకొన్నారు. వైసీపీ ప్రభుత్వం లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, మా కుటుంబాలకు న్యాయం జరగలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి సాధ్యమని భావించి తెదేపాలోకి చేరిన గ్రామవార్డు సభ్యులు గోపాల్ , సుబ్బరాయుడుతో పాటు పలువురు తెలిపారు. ఎమ్మెల్యే , మాజీ మంత్రి, మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సామాజిక పెన్షన్లు రెట్టింపు పెంచడం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించి ప్రతి మహిళకు అత్యంత ప్రాధాన్యత కల్పించామన్నారు. జీఎస్టీ తగ్గింపు నిర్ణయం ప్రజలకు గొప్ప వరం అన్నారు. నియోజకవర్గంలో సుమారు 24 కోట్లతో అన్ని గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టామని గుర్తు చేశారు అంతేకాకుండా పుట్టపర్తి లో శ్రీ భగవాన్ సత్య సాయి బాబా 100 వ జయంతోత్సవాలకు పలు అభివృద్ధి పనులు సాగుతున్నాయని అన్నారు. పార్టీలోకి చేరిన వారిలో గోపి ఈశ్వరమ్మ నాగన్న రంగా రత్న నగేష్ రంగమ్మ శ్యామల గంగన్న కాంతమ్మ గోపి చిన్న నరసింహులు వరలక్ష్మి నాగన్న సుబ్బమ్మ ఈ గంగన్న వై లక్ష్మమ్మ డి గంగన్న పకీరప్ప చెక్కిరన్న మిద్దె బాబయ్య సుభాషిని లక్ష్మీనరసమ్మ రామంజి బావయ్య ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు రామకృష్ణ, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, కొడవగాని పల్లి శివ పాల్గొన్నారు.

# సస్యరక్షణ చర్యలు చేపట్టండి

**విశాలాంధ్ర-అగళి :** మెంథా తుఫాను నేపథ్యంలో ఇనగలూరు గ్రామ పంచాయతీలలో బుధవారం అనంతపురం జిల్లా వ్యవసాయ పరిశోధన స్థానం రేకుల కుంట శాస్త్రవేత్తలు భాస్కరరావు లక్ష్మణ్ రాగి, కంది, ఉలవ, పత్తి, వక్క, కనకాంబర, నేత జొన్న పంటలను పరిశీలించి రైతులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. రైతులు తమ పొలాల్లో వర్షపు నీరు అధికంగా నిలువ ఉండకుండా చిన్న కాలువ ఏర్పాటు చేసి వెంటనే నీరు తొలగించాలని వ్యవసాయ అధికారి నాగరాజ్ తెలిపారు పంటలకు తెగులు ఆశించకుండా ఒక ఎకరానికి ప్రొఫీ ఓనజోల్ 25 ఈసీ 200 ఎమ్మెల్, లేదా ఎక్సోనజోల్ 5 ఎస్సీ 400 ఎంఎల్ మేర పిచికారి చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రతి రైతులు వర్షం కురుస్తున్నప్పుడు పచ్చి చీయరాదన్నారు.

# ఎన్ఎస్ఎస్ శిబిరం ప్రారంభం

**విశాలాంధ్ర-ధర్మవరం:** స్థానిక కే.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని విద్యార్థులతో ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. బి. గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో గొట్లూరు గ్రామంలోని సచివాలయంలో ఎన్.ఎస్.ఎస్. ప్రత్యేక శిబిరం ప్రారంభించామని యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. బి. గోపాల్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమం 04నవంబర్ వరకు ఉంటుందన్నారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్, డా. కెప్రభాకర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ అర్థాంతరంగా చదువు మానేసిన విద్యార్థులను గుర్తించి వారికి చదువుపట్ల అవగాహన కల్పించామన్నారు. ముఖ్య అతిథులుగా సర్పంచ్ పి.నర సమ్మ పంచాయతీ కార్యదర్శి పి. గణేష్‌కుమార్, గ్రామ మత్స్య సహాయాధికారి జీ.రామాంజనేయులు, గ్రామ ఉద్యానవన సహాయాధికారి సి.ఆశాజ్యోతి పలువురు వక్తలు ఎన్ఎస్ఎస్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్య పై అవగాహన, నిరక్షరాస్యత నిర్మూలన, పరిశుభ్రత, ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పించారు. ర్యాలీ నిర్వహించారు.

# పక్షవాతం వచ్చిన మొదటి గంటలోనే చికిత్స పొందాలి ..



**విశాలాంధ్ర-ధర్మవరం:** పక్షవాతం వచ్చిన తర్వాత మొదటి గంటలోనే చికిత్స పొందితే బాగా కోలుకునే అవకాశం ఉందని రిటైర్డ్ అందరితో నివారణ అధికారి సంకారపు నరసింహులు తెలిపారు. బుధవారం పట్టణంలోని ఎస్బిఐ కాలనీలో గల మధు కంటి వైద్యశాలలో ప్రపంచ పక్షవాత అవగాహన దినోత్సవం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రతి నిమిషం విలువైనదే అని తెలిపారు. పక్షవాతము అంటే ఉన్నట్టుండి మూతి వంకరబోయి, మాట తడపడుతూ, ఒక వైపున చెయ్యి ,కాలు బలహీన పడుతుందని తెలిపారు. దీనికి ముఖ్య కారణం మెదడులోని రక్తనాలములలో రక్తము గడ్డ కట్టుట తోపాటు రక్తనాలములు చిట్లిపోవుట జరుగుతుందని తెలిపారు. పక్షవాతమునకు అతి ముఖ్యమైన కారణం అధిక రక్తపోటు అని తెలిపారు. కాబట్టి తరచూ రక్తపోటుకు పరీక్షలు చేయించుకుని సక్రమంగా మందులు వాడాలన్నారు. వ్యాయామశిక్షణ అవసరమన్నారు.

# మద్యం దుకాణాలపై దాడులు..

## నలుగురు అరెస్ట్

**విశాలాంధ్ర-ధర్మవరం:** డిపిఈఓ ఆదేశాల మేరకు ధర్మవరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల వివిధ గ్రామాలలో అనధికార మద్యం దుకాణాలపై దాడులు నిర్వహించి నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి, వారి నుండి ఒక్కొక్క దగ్గర 10 మద్యం పార్టీలను స్వాధీనం చేసుకున్నామని ఎక్సైజ్ సీఐ చంద్రమణి తెలిపారు. నిందితులకు జడ్జి రిమాండ్కు పంపడం జరిగిందన్నారు. ఎవరైనా మద్యం షాపుల నుండి గొలుసు దుకాణాలకు మద్యం విక్రయిస్తే అలాంటి షాపులపైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సురక్ష యాప్ ద్వారా వినియోగదారులు పరిశీలించుకొని మద్యం తీసుకోవాలని అనుమానం వస్తే ఎక్సైజ్ సీఐ. చంద్రమణి సెల్ నెంబర్ 9440902562కు తెలియజేయాలని తెలిపారు.

# అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య..

**విశాలాంధ్ర-ధర్మవరం:** పట్టణంలోని సిద్దయ్యగుట్ట, నెహ్రూ నగర్ కు చెందిన ఉర్లకుంట శ్రీనివాసులు (48) అప్పుల బాధ తాళలేక పక్కనే గల ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో నైలాన్ తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అనంతరం వన్టౌన్ సీఐ నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ మృతుడు శ్రీనివాసులు ఫైనాన్స్ దగ్గర, ఇతరుల వద్ద అప్పులు చేసి కారును కొనుగోలు చేశాడని, కారు బాడిగలు సరిగా రాలేకపోవడం, కుటుంబ పరిస్థితులు సరిగా లేకపోవడం, ఈ మదనతో బుధవారం తెల్లవారుజామున ఉరివేసుకున్నాడని తెలిపారు. ఎస్సై కేతన్న మృతికి గల కారణాలను కుటుంబ సభ్యుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం భార్య అరుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని వారు తెలిపారు. మృతునకు భార్య అరుణతో పాటు హేమంత్ బీటెక్ ఫస్టియర్, తన్విష్ అను కుమారులు కలరు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, గురువారం 30, అక్టోబరు 2025

## కోతుల బెడద నుంచి రక్షించండి

**విశాలాంధ్ర-డి.హీరేహాళ్:** హి రేహల్‌లో కోతుల బెడద విపరీతంగా ఉందని తాహసిల్దార్ శ్రీనివాసులకు అర్జీ ఇచ్చారు ఇంట్లో స్త్రీలు పిల్లలు ఒంటరిగా ఉంటే వారిని బెదిరించి ఇంట్లోకి చొరబడి ఆహారాన్ని చిందరవిందలు చేసి భయభ్రాంతికి గురిచేస్తున్నాయి దయచేసి కోతుల బెడద నుంచి రక్షించండి అని అధికారులకు పరిపాలనాధికారి బలరాం రావుకు తెలిపారు. ఇందులో టిడిపి మాజీ మండల కన్వీనర్ మాకాసి వెంకటేష్ పాల్గొన్నారు.

## పంచాయతీల ఆదాయం పెంచాలి

**విశాలాంధ్ర-బొమ్మనహాల్ :** గ్రామ పంచాయతీల ఆదాయ వనరుల పెంపుదల లక్ష్యంగా సిబ్బంది విధులు నిర్వహించాలని ఎంపీడీవో విజయభాస్కర్ అన్నారు. అధిక రాబడి ద్వారా గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం సులభతరమ వుతుందన్నారు. బొమ్మనహాళ్ మండల పరిషత్ సమావేశ మందిరంలో సర్పంచులు, పంచాయతీ కార్య దర్శులు, డిజిటల్, ఇంజినీరింగ్ సహాయకు లకు రెండ్రోజుల శిక్షణ కార్యక్రమం బుధవారం ముగిసింది. ఎంపీడీవో విజయభాస్కర్ శ్యామ్ చైతన్య, ఖాదర్ బాషా, ఉమాశంకర్ తదితరులు అవగాహన కల్పించారు. పంచాయతీల అభివృద్ధి ప్రణాళిక రూపకల్పన, నిధుల సమీకరణ మార్గాలు, నైపుణ్యాల ప్రాముఖ్యత తెలిపారు.

# వాటర్‌షెడ్ అధికారులే ఎర్రమట్టి వ్యాపారులా..?

- ఆగని ఎర్రమట్టి అక్రమ దందా
- చోద్యం చూస్తున్న అధికారులు

**విశాలాంధ్ర-శింగనమల :** శింగనమల నియోజకవర్గం వ్యాప్తంగా ఇసుక, ఎర్రమట్టి అక్రమ రవాణా మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతున్నది, ఇంత తతంగం జరుగుతున్నా కూడా అధికారులు ఏమాత్రం స్పందించం లేదు. శింగనమల మండలం ఆకులేడు, చక్రాయపేట, నాయన పల్లి క్రాస్, బుక్కరాయ సముద్రం మండలం పసులూరు, బుక్కరాయ సముద్రం, నార్పల మండలం పులసల నూతల, నడిమిదొడ్డి, చామలూరు, గూగూడు, తదితర గ్రామాలలో జెసిబిలతో కొండలను తవ్వి ఎర్రమట్టిని టిప్పర్ల ద్వారా అక్రమంగా తరలిస్తున్నారు. అక్రమార్కులు అక్రమంగా ఎర్రమట్టిని తరలిస్తూ కొండలను, గుట్టలను, తవ్వి సొమ్ము చేసుకొని జేబులు నింపు కుంటున్నా అధికార యంత్రాంగం ఏమాత్రం స్పందించక పోవడం చర్చనీయాంశంగా మారింది.

చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం.. అక్రమార్కులు ప్రధాన రహదారుల్లోనే ఎర్రమట్టిని టిప్పర్లకొద్దీ వంతుల వారీగా తరలిస్తున్నా అధికార యంత్రాంగం చూసీచూడనట్లు మిన్నకుండి పోవడం వెనుక అంతర్యమేమిటోనని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ప్రధానంగా రాత్రి సమయాల్లో పంట పొలాల్లో సైతం ఎర్రమట్టిని తవ్వి తరలిస్తున్నారని, ఈ పరిస్థితి ఇలాగే ఉంటే భవిష్యత్తులో కొండలు, గుట్టలు, మాయం అవుతాయని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పత్రికల్లో కథనాలు వస్తే స్పందించడం తర్వాత మిన్నకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆకులేడు సమీపంలో వాటర్‌షెడ్ అధికారులు కొంతమంది రైతులు కలిసి సిండికేట్‌గా ఏర్పడి అక్రమంగా ఎర్రమట్టిని రవాణా చేస్తున్నారని, ఈ విషయమై రైతులు వాటర్ షెడ్ అధికారుల మధ్య విభేదాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నా అధికార యంత్రాంగం వారిపై ఏ మాత్రం చర్యలు తీసుకోవడం లేదని, ఈ పరిస్థితి ఇలానే కొనసాగితే అక్రమార్కు లకు హద్దు అదుపు లేకుండా పోతుందని, ఇప్పటికైనా ఇసుక, ఎర్రమట్టి అక్రమ రవాణాపె కఠిన చర్యలు తీసుకొవాల్సి ఉంది.

# ఎమ్మెల్యేల తీరు మారాలి

### తాడిపత్రి వైసిపి మాజీ సమన్వయకర్త వి.ఆర్. రామిరెడ్డి

**విశాలాంధ్ర-తాడిపత్రి:** ఎమ్మెల్యేల తీరు మారాలని తాడిపత్రి వైసిపి మాజీ సమన్వయకర్త వి.ఆర్. రామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని తన నివాసంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ పార్టీకైనా పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎనలేని కృషి లేకుంటే ఏ ఎమ్మెల్యే అయినా గెలవడం అసాధ్యం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అవ్వాలన్నా, దేశ ప్రధానమంత్రి అవ్వాలన్న కార్యకర్తలే మూలాధారం. కానీ ఇవాళ కార్యకర్తలు ఎమ్మెల్యేల చేతుల్లో బలి పశువులవ్వుతున్నారు. ఏరు దాటిన తర్వాత తెప్పను తగిలేసినట్లులా ఉంది. ఈనాటి కార్యకర్తల పరిస్థితి గెలిచిన ఎమ్మెల్యేలు మాత్రం సంపదలు సృష్టించుకుని మూడు పువ్వులు ఆరు కాయలుగా వెలిగిపోతున్నారు. ఏదో కొందరి కార్యకర్తలకు మాత్రమే అర కొరగా సాయం చేసి చేతులు దులుపుకుంటున్నారు. ప్రస్తుతం కార్యకర్తలు అందరూ ఆర్థికంగా, మానసికంగా ఎంతో నలిగిపోతున్నారు. ఎటువంటి పార్టీ కార్యక్రమాలు జరపాలన్న పార్టీ కార్యకర్తలు లేకుండా ఎటువంటి కార్యక్రమాలు జరపడం దుర్లభమే అని అన్నారు. సభ్య సమాజంలో పార్టీ కార్యకర్తలకు విలువలు పెంపొందించాలి. ప్రతి కార్యకర్తకు పార్టీ అధ్యక్షులు ద్వారా గుర్తింపు కార్డులు విధిగా ఏర్పాటు చేయించాలి. కార్యకర్తలు ఆర్థికంగా బలోపేతం అవ్వడానికి కార్యకర్తల వెల్ఫేర్ స్కీములు ఏర్పాటు చేయించి ఆర్థికంగా నలిగిపోతున్న కార్యకర్తలందరినీ ఆదుకోవాలని హితవు పలికారు.

## 31న జాతీయ ఐక్యతా దినోత్సవం

**విశాలాంధ్ర-ధర్మవరం:** భారతదేశపు ఉక్కుమనిషి, జాతి సమైక్యతకు ప్రతీక అయిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలను 31వ తేదీన ధర్మారంలో పట్టణంలో నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న జాతీయ ఐక్యతా ర్యాలీల ధర్మవరం పట్టణంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తామన్నారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ భారతదేశాన్ని ఏకం చేసిన మహానేత అన్నారు. విద్యార్థులు, వ్యాపారవేత్తలు, పుర ప్రముఖులు, సామాజిక సేవకులు విజయవంతం చేయాలన్నారు.

## పేదలకు కంటి వెలుగు ప్రసాదిస్తాం

**విశాలాంధ్ర-ధర్మవరం:** పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే మా లక్ష్యము అని యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు షీలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం, సహకార దర్శి గర్రి రమేష్ బాబు, క్యాంపు చైర్మన్ వంకదారి రామచంద్రగుప్త, పిఆర్వో రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణములోని స్వాతి క్లినిక్.. (డాక్టర్ సుబ్బారావు) లో కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ఉచిత ఐ.ఎల్ కంటి వైద్య శిబిరం యువర్స్ ఫౌండేషన్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ శ్రీ సత్య సాయి జిల్లా, నేత్ర జ్యోతి కంటి ఆసుపత్రి బెంగళూరు వారి సహాయ సహకారములతో నవంబర్ రెండవ తేదీ ఆదివారం ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దాతలుగా కీర్తిశేషులు గంజికుంట విజయలక్ష్మి, కీర్తిశేషులు గంజికుంట రంగనాయకులు జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు గంజికుంట శ్రీధర్ బాబు అండ్ బ్రదర్స్ వారి కుటుంబం (శ్రీ రుక్మిణి సిల్క్ ఎంపోరియం ధర్మవరం) వారు వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. పట్టణ గ్రామీణ ప్రాంత పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## దాడులు చెయ్యడం మానుకోండి

**విశాలాంధ్ర-కళ్యాణదుర్గం:** టీడీపీ కార్యకర్తలు అధికారంలో ఉన్నామని వైసిపి కార్యకర్తలపై దాడులు చేయడం మానుకోవాలని వైసిపి సమన్వయకర్త తలారి రంగయ్య హితవు పలికారు. మంగళవారం రాత్రి కొత్తూరు గ్రామానికి చెందిన అక్కమ్మను టిడిపి కార్యకర్తలు దాడి చేసి కొట్టారు. అనంతపురంలో చికిత్స పొందుతున్నారు. మాజీ ఎంపీ, వైఎస్సార్‌సీపీ కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య బుధవారం పరామర్శించారు. అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అక్కమ్మను రంగయ్య పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. అక్కమ్మ కుటుంబ సభ్యులతో మాట్లాడిన రంగయ్య, "ధైర్యంగా ఉండండి... పార్టీ తరఫున మేమంతా అండగా ఉంటాం" అని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కళ్యాణదుర్గం రూరల్ కన్వీనర్ గోళ్ళ సూరి, కొత్తూరు సర్పంచ్ బాబు పాల్గొన్నారు.

## రక్తదానంతో కుటుంబంలో వెలుగులు

**విశాలాంధ్ర-తాడిపత్రి:** రక్తదానంతో ఒక కుటుంబంలో వెలుగులు నింపిన వారవుతారని ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి పోలీసులకు, ప్రజలకు సూచించారు. బుధవారం పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్లో రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి సహకారంతో ఉచిత రక్తదాన శిబిరం, అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ సహకారంతో మెడికల్ క్యాంపు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి హాజరై రిబ్బన్ కట్ చేసి రక్తదాన శిబిరం, మెడికల్ క్యాంపును ప్రారంభించారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని సూచించారు. ప్రజలు, 119 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐలు రామసుబ్బయ్య, ఆరోహణరావు, ఎస్సైలు ధరణి బాబు మహమ్మద్ గౌస్, నాగేంద్ర ప్రసాద్ విద్యార్థులు, పోలీసులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఆదాయ వనరులు పెంచుకోవాలి

**విశాలాంధ్ర-నంబులపూలకుంట:** మండల పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ ఎంపిడివో మాధవ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని అన్ని పంచాయతీల సర్పంచులు, కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు గ్రామ పంచాయతీ సొంత ఆదాయ వనరులు పెంపుపై అవగాహన, శిక్షణ నిర్వహించారు. గ్రామపంచాయతీలలో ఇండ్ల పన్నులు, లైసెన్స్ ఫీజులు, మార్కెట్ ఫీజులు, బిల్డింగ్ ఫీజులు ఇంటి పన్నులు, పన్నేతర వసూళ్లు ఏ విధంగా నిర్ణయించి వంద శాతం వసూలు చేయాలనే అంశంపై అధికారులకు వివరించారు. పన్నులు, పన్నేతర వసూళ్లను లక్ష్యానికి తగ్గట్టు వంద శాతం పూర్తి చేసి, వచ్చిన ఆదాయాన్ని పంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించాలని సూచించారు.

## వివాహ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ..

**విశాలాంధ్ర-గుడిబండ:** మండలంలోని సింగేపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉల్లి చిక్కన్న కుమారుడు రాజ్ కుమార్, వివాహం మండల కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప, తెదేపా జిల్లా లింగాయత్ అధ్యక్షుడు దుర్గేష్,ఎంపిటిసి వనజాశశిధర్, గుడిబండ టిడిపి క్లస్టర్ ఇంచార్జీ చిత్రశేఖర్,లాయర్ శివకుమార్, ఉమేష్ అలియాస్ మాస్, వెంకటరమణ, మల్లికార్జున, క్రిష్టప్ప నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# పునీత్ రాజ్ సేవలు మరువలేనివి..

**విశాలాంధ్ర-రాయదుర్గం:** ఈడిగ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో దివంగత డాక్టర్ రాజుకుమార్ తనయుడు సినీ హీరో కర్ణాటక రత్న పవర్‌స్టార్ విక్టర్ పునీత్ రాజుకుమార్ 4వ వర్ధంతి వేడుకలు రాయదుర్గం పట్టణంలో ఘనంగా వినాయక సర్కిల్‌లో నిర్వహించారు. అభిమానులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాయదుర్గం ఈడిగ సంఘం సభ్యులు మాట్లాడుతూ కర్ణాటక సినీ ధ్రువ నక్షత్రం పవర్ స్టార్ పునీత్ రాజుకుమార్ మృతి సినీ ప్రపంచానికే తీరని లోటన్నారు. ఆయన కర్ణాటక రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల నిరుపేద పిల్లలకు చదువులకోసం 45 ఫ్రీ స్కూల్స్, తల్లి తండ్రి లేని అనాధల కోసం 26 అనాధ ఆశ్రమాలు,16 వృధాశ్రమాలు,19 గోశాలాలు, 1800 మందికి విద్యార్థులకు చదువులు తదితర ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి ఆఖరికి తుది శ్వాస వరకూ పోరాటం చేసి తండ్రి అడుగుజాడల్లో తన రెండు కళ్ళను కూడా దానం చేసిన మహానుభావుడు అని కొనియాడారు. కార్యక్రమంలో ఈడిగ సంఘం సభ్యులు అభిమానులు నాగరాజు, సేవాభారత్ భరత్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గంగాధర్, అంజి, మరిస్వామి, మండి జానకిరామ్, మురుడి సురేష్, కుమార్, ఈడిగ మారుతి, రమేష్, సిద్దప్ప, హరీష్, దిలీప్, దివాకర్, చంద్రశేఖర్ రెడ్డి, నిలందర్ తదితరులు పాల్గొన్నారు.

# బంజారాల ఆరాధ్య దైవం పూజా కార్యక్రమానికి పయ్యావుల శ్రీనివాసులకు ఆహ్వానం



**విశాలాంధ్ర-ఉరవకొండ:** ఈనెల 30వ తేదీ నుంచి నవంబర్ ఒకటవ తేదీ వరకు మూడు రోజులపాటు వజ్రకరూరు మండలం రూపానాయక తండాలో బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సామ సంగ్ మహారాజ్ పూజా కార్యక్రమాలు జరుగుతాయని ఈ కార్యక్రమానికి హాజరై సామ సంగ్ మహారాజు పూజా కార్యక్రమంలో పాల్గొనాలని టిడిపి పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులను బుధవారం ఆయన స్వగృహానికి వెళ్లి ఆహ్వానించినట్లు బంజారా సంఘం నాయకులు తెలిపారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ ఈ పూజా కార్యక్రమాలలో ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, బిజెపి పార్టీ జిల్లా నాయకులు శ్రీనివాసులు కర్ణాటక రాష్ట్రానికి చెందిన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త మహారాజ్ మహారాష్ట్ర నుంచి ప్రొఫెసర్ పండిట్ చౌహాన్ అలాగే లాల్ సింగ్ భూక్య, తెలంగాణ నుంచి రవీందర్ నాయక్ కూడా వస్తున్నట్లు తెలిపారు. సింధు నాగరికత నుంచి నేటి వరకు సనాతన బంజారా సాంప్రదాయ రీతిలో ప్రతి ఏడాది కార్తిక మాసంలో మూడు రోజులపాటు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించే గురు నానక్ సామా సంగ్ మహారాజ్ భోగ్ పూజా కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై కార్యక్రమం పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తులసీదాస్ నాయక్, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డి. గోపాల్ నాయక్,మాజీ ఎంపీ స్వామి నాయక్, బంజారా ఫౌండేషన్ అధ్యక్షులు ఎస్.కె కమల్ సింగ్ రాథోడ్ పాల్గొన్నారు.

## సబ్సిడీతో యూరియా పంపిణీ

**విశాలాంధ్ర-రొళ్ల:** మండలంలొని రైతులకు సబ్సిడీతో యూరియా పంపిణీ చేసినట్లు ఏవో వెంకట బ్రహ్మం తెలిపారు.బుధవారం మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ బి.ఎస్ గురుమూర్తి,తెదేపా మండల కన్వీనర్ జి.కె ఈరన్న ఏపీఐబిసీ డైరెక్టర్ రామకృష్ణ సింగల్ విండో డైరెక్టర్ భరత్,చేతులు మీదుగా రైతులకు యూరియా పంపిణీ చేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయానికి 280 యూరియా బస్తాలు వచ్చినట్లు వారు తెలిపారు కేంద్ర ప్రభుత్వం రూ.1940 సబ్సిడీ పోను 280 రూపాయలకే రైతులకు పంపిణీ చేశారు

## అభివృద్ధి చూసి ఓర్వలేకే విమర్శలు

**విశాలాంధ్ర-కళ్యాణదుర్గం:** 2019-24 మధ్య వైసీపీ ప్రభుత్వంలో కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టక పోగా ప్రస్తుతం కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూసి మాజీ ఎంపీ , వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య విమర్శలు చేస్తున్నారని మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవి టిడిపి మండల కన్వీనర్లు శివన్న, తిప్పేస్వామి ధనుంజయ, సత్తి తదితరులు ఆరోపించారు. బుధవారం స్థానిక మార్కెట్ యార్డులో విలేకరులతో మాట్లాడుతూ 2022 నవంబర్ 4న నూతిమడుగు వద్ద పెన్నా నదిపై బ్రిడ్జి కొట్టకపోతే నాటి ప్రభుత్వంలోని పెద్దలు మంత్రి ఉషశ్రీ చరణ్, ఎంపీ తలారి రంగయ్య ఏమి పట్టనట్లు వ్యవహరించారని మండిపడ్డారు. పెన్నా నది, హగరి, వేదవతి నదులలో ఇసుకను బెంగళూరుకు తరలించింది నిజం కాదా అని ప్రశ్నించారు. మంత్రి ఉషశ్రీ చరణ్ తన భర్త ఆధ్వర్యంలో ఇసుక తరలిస్తున్నా... నాటి ఎంపీ తలారి రంగయ్య కల్లుండి గుడ్డివాడులా ప్రవర్తించాడని గుర్తు చేశారు.ప్రస్తుత ఎమ్మెల్యే సురేంద్రబాబు నియోజకవర్గాన్ని నూతిమడుగు, ఎనుములదొడ్డిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నిర్మిస్తున్నారని ఒక్కో ఆరోగ్య కేంద్రానికి రూ.2.35 కోట్లు నిధులు వచ్చాయని గుర్తు చేశారు. రూ.25 కోట్లతో సిసి రోడ్లు, రూ.10 కోట్లతో బీటీ రోడ్లు వేస్తున్నామన్నారు. కన్నేపల్లి బ్రిడ్జికి రూ.30 కోట్లు నిధులు వచ్చాయని, భైరవాతిప్ప ప్రాజెక్టు పనులు కొనసాగు తున్నాయని చెప్పారు. మున్సిపల్ చైర్మన్ రాజ్ కుమార్‌ను కనీసం తన కుర్చీలో కూడా కూర్చోకుండా చేసిన ఘనత ఎంపీ, ఎమ్మెల్యేలకే దక్కిందని మండిపడ్డారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు కుబేర్ యాదవ్, చెట్ల రాము పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త

**విశాలాంధ్ర-రొళ్ల:** సీజనల్ వ్యాధుల పట్ల ఆరోగ్య ఆశా కార్యకర్తలు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించి అప్రమత్తంగా ఉండాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి షమీవుల్లా పేర్కొన్నారు.బుధవారం మండల పరిధిలోని ఎం.రాయాపురం గ్రామంలో హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్ ఆవరణంలో ఆరోగ్య ఆశ కార్యకర్తలకు సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వాతావరణం తెల్లబడడంతో దోమల వృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. దోమతెరలు వాడుట గురించి, ఇంట్లో నిల్వ నీటి పాత్రాలను శుభ్రం చేయడం వివరించారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనాథ్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు.

## విశ్రాంత ఉద్యోగి మృతికి నివాళులు

**విశాలాంధ్ర-రొళ్ల:** మండలంలోని హళ్లికెర పంచాయితీ లక్ష్మీపురం గ్రామానికి చెందిన విశ్రాంత ఉద్యోగి నరసప్ప అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకొన్న రాష్ట్ర కుంచిటిగా వక్కలిగ రాష్ట్ర సాధికర సమితి కన్వీనర్ వి.ఎం పాండురంగప్ప బుధవారం స్వగ్రామానికి వెళ్లి భౌతికకాయానికి పూల మాల వేసి నివాళులు అర్పించి కుటుంబాన్ని పరామర్శించారు..

## చేనేత కార్మికులను ఆదుకోవాలి

**విశాలాంధ్ర-ఉరవకొండ:** ఉరవకొండలో కురిసిన భారీ వర్షాలకు తీవ్రంగా నష్టపోయిన చేనేత కార్మికులను గుర్తించి ప్రభుత్వం వారిని అన్ని విధాలా ఆదుకోవాలని వైసీపీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఎంపీపీ వెలుగొండ నరసింహులు, పట్టణ అధ్యక్షులు ఈడిగ ప్రసాద్, ఆ పార్టీ రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం కార్యదర్శి ఎం.బసవరాజు, మండల కన్వీనర్ ఎర్రిస్వామి రెడ్డి మాట్లాడుతూ అధిక వర్షాల వల్ల మగ్గం గుంతలలోకి నీరు చేరి ఒక్కో కార్మికుడికి లక్ష రూపాయల నుంచి 50 వేల వరకు నష్టం వాటిల్లిందనీ. చేనేత కార్మికులకు ప్రభుత్వం ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, 200 యూనిట్ల ఉచిత కరెంటును ఇవ్వాలని, పూచికత్తు లేకుండా రెండు లక్షల రూపాయలు బ్యాంకు రుణాలు, నేతన్న నేస్తం ద్వారా రూ.36 వేలు, 50 సంవత్సరాలకే చేనేత పింఛన్లు, 50 సంవత్సరాలు దాటినా అందని పెన్షన్ కూడా అమలుపరిచి చేనేత కుటుంబాలకు ఆసరాగా ఉండాలని కోరారు. భారీ వర్షాల కారణంగా పట్టు నూలు జరీ, చేనేత చీరలు డ్యామేజ్ అయ్యాయనీ ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## వైసీపీ 'ప్రజా ఉద్యమం

**విశాలాంధ్ర-అమరాపురం:** మాజీముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ "ప్రజా ఉద్యమం" బుధవారం అమరాపురం మండలం తమ్మిడేపల్లి గ్రామంలో జరిగినది. ముఖ్యఅతిథిగా మడకశిర నియోజకవర్గ ఇంచార్జ్ ఎస్ ఎల్ ఈరలక్కప్ప,రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు హాలుకూరు కాంతరాజు పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం చేసే ఈ ప్రైవేటీకరణ వలన పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరమయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నా యన్నారు.కేవలం చంద్రబాబు నాయుడు బినామీలకు ఈ మెడికల్ కాలేజీలను అప్పచెప్పి వారి ద్వారా వైద్య విద్యను వ్యాపారంగా మలుచుకోవాలని ఒక దూరదృష్టితో ముందుకు వెళ్తున్నారు అని మండిపడ్డారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఆలుకూరు కాంత్ రాజు, మండల అధ్యక్షులు త్రిలో క్ నాథ్, పంచాయతీ కన్వీనర్ సదానందం గౌడ్, మాజీ డైరెక్టర్ ఈరక్యతరాయప్ప, పాల్గొన్నారు.

## కాఫీ విత్ పబ్లిక్ ఎంపీపీ

**విశాలాంధ్ర-ముదిగుబ్బ:** ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ బుధవారం సాయంత్రం సరదాగా పబ్లిక్‌తో కాఫీ తాగారు. ఈవినింగ్ వాక్ లో భాగంగా ఆయన ముదిగుబ్బ బస్టాండ్ కూడలి నందు స్థానికులతో కాసేపు మాటామంతి చేశారు. స్థానికంగా ఉన్న చిరు వ్యాపారులు, దుకాణాదారులు, షాపు యజమానులతో కాసేపు ముచ్చటించారు. ఎంపీపీని చూసిన స్థానికులు అనంతరం స్థానికుల యోగక్షేమాలను గురించి విచారించారు. ఎంపీపీ వెంట కూటమి నాయకులు బూదనపల్లి రవి, యాకుర్లకుంటపల్లి పతి, చిన్నకోట్ల చంద్ర, పొ దరాలపల్లి సర్పంచ్ నాగభూషణ, నూర్ భాషా ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గొడుగు అమీర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాన్ని పరిశుభ్రతంగా ఉంచడమే లక్ష్యం

**విశాలాంధ్ర-బొమ్మనహాళ్:** గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా అభివృద్ధి పరిచయదానికి కృషిచేస్తామని టీడీపీ యువ నాయకుడు సాగర్ రవిచంద్ర పేర్కొన్నారు. బుధవారం శ్రీధర్ఘట్ట గ్రామంలో రైతు భరోసా కేంద్రం నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్ళు రహదారి చెత్తాచెదారంతో నిండిపోయి దుర్గంధం వస్తుండడంతో పాఠశాల హెచ్ఎం విన్నపం మేరకు సౌజన్య ఆదేశాల మేరకు సొంత నిధులతో జెసిబి ట్రాక్టర్ ద్వారా చెత్త వ్యర్థ పదార్థాలను తొలగించారు. ఉపాధ్యాయులు అభినందించారు టీడీపీ యువ నాయకులు అనిల్, రమేష్, పుర 0దర, తిప్పేస్వామి బన్నీ పాల్గొన్నారు.

## ఫిట్ ఇండియా ఫ్రీడమ్ రన్‌తో విద్యార్థులతో ఉత్సాహం

**విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం:** ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (సీయూఏపీ) జ్ఞానసీమ క్యాంపస్‌లో బుధవారం ఉదయం ఫిట్ ఇండియా ఫ్రీడమ్ రన్ 6.0 కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం 6 గంటలకు 3కే రన్ నిర్వహించారు. దేశవ్యాప్తంగా ఫిట్ ఇండియా మిషన్ క్రింద జరుగుతున్న ఈ రన్‌లో విశ్వవిద్యాలయ విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కేంద్రీయా విశ్వవిద్యాలయ గౌరవ ఉపకులపతి ఆచార్య ఎస్.ఏ. కోరి రన్‌కు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రతి ఒక్కరూ రోజూ కనీసం 30 నిమిషాలు వ్యాయామానికి కేటాయించాలి. ఆరోగ్యమే మహాభాగ్యం శారీరక చురుకుదనం వ్యక్తిగత అభివృద్ధికి దోహదం చేస్తుంది" అన్నారు. సీయూఏపీ తరచుగా ఆరోగ్యం, ఫిట్‌నెస్, పరిశుభ్రత కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తుందని గుర్తుచేశారు. విద్యార్థుల్లో ఉత్సాహం వెల్లివిరిసిన ఈ రన్‌లో వందలాది మంది పాల్గొన్నారని నిర్వాహకులు తెలిపారు.

## విధుల్లో అప్రమత్తత అత్యవసరం

**విశాలాంధ్ర-హిందూపురం :** తమ ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ప్రజలకు ఆరోగ్య వ్యవస్థ లక్ష్యాలను అందించుటలో వైద్యాధికారులు ముందుండాలని, ప్రస్తుత వర్షాకాల సీజన్‌లో కార్యక్రమాల అమలులో అప్రమత్తత అత్యవసరమని, సీజనల్ వ్యాధులు అరికట్టుట తోబాటు సుఖ ప్రసవాలపై దృష్టిపెట్టాలని పరిసర పీహెచ్సీలు పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యులతో బుధవారం స్థానిక జిల్లా అస్పత్రిలోని పిపియూనిట్ విభాగంలో, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్. సురేష్ బాబుతోబాటు నిర్వహించిన సమీక్ష సమావేశంలో డిప్యూటీ డిఎంఅండ్ హెచ్వో డాక్టర్. మంజువాణి పాల్గొని ప్రసంగించారు. ముఖ్యంగా హైరిస్క్ గర్భవతులను గుర్తించి, సుఖప్రసవాలు జరిపించుట, వారిని అత్యవసర విభాగాలకు తరలించుటలో సిబ్బందిని అప్రమత్తం చేయడం కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్యధికారిణి డా, జయం పద్మజ తోపాటు పరిసర పీ హెచ్ సి, యు పి హెచ్ సి వైద్యాధికారులు పాల్గొన్నారు.

## గుడ్ టచ్, బ్యాక్ టచ్‌పై అవగాహన

**విశాలాంధ్ర-పెనుకొండ:** ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో ఏఎస్ఐ నసీమ బేగం బుధవారం గుడ్ టచ్ బాడ్ టచ్, బాల్య వివాహాలు, సోషల్ మీడియా వలన కలిగే అనర్థాలు వంటి విషయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ కే సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏఎస్ఐ నసీమ బేగం మాట్లాడుతూ సోషల్ మీడియాలో ఫొటోస్ అప్లోడ్ చేయ రాదని, ప్రయాణం చేస్తున్నప్పుడు ఎటువంటి ఇబ్బంది కలిగిన భయపడకుండా మీ అధ్యాపకులకు మీ తల్లిదండ్రులకు మహిళా సచివాలయ పోలీసులకు తెలియచేయాలని జీవితం చాలా విలువైనదని దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని తెలియజేశారు కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓలు ఎం శ్రీలేఖ డి శివన్న కేరవికుమార్ ఆర్ఆర్ సి నోడల్ ఆఫీసర్ వి.జయ ప్రకాష్ పాల్గొన్నారు.

## కోటి సంతకాల సేకరణ కార్యక్రమం

**విశాలాంధ్ర-పెనుకొండ:** వై.సీపీ అధినేత,మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వై.యస్ జగన్ మోహన్ రెడ్డి సూచనల మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా మద్దతు కోరుతూ కోటి సంతకాలు సేకరణ కార్యక్రమం బుధవారం నగర పంచాయతీ పరిధిలోని 4, 6 ,7 ,వార్డులలో నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో వైయస్సార్‌సీపి నాయకులు,నగరపంచాయితీ వైస్ చైర్మన్, ఉమర్ ఫరూక్ కన్వీనర్లు సుధాకర్ రెడ్డి, నరసింహ, కౌన్సిలర్లు, వైసిపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## డీపీఆర్ఓ క్రిష్టప్పకు ఘన సన్మానం

**విశాలాంధ్ర - హిందూపురం :** మున్సిపల్ కార్యాలయం మెప్మా విభాగంలో విధులు నిర్వర్తిస్తున్న టౌన్ ప్రాజెక్టు అధికారి కిష్టప్ప ప్రమోషన్ లో భాగంగా గ్రేడ్1 టౌన్ ప్రాజెక్టు అధికారిగా చిత్తూరు కార్పొరేషన్‌కి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా మునిసిపల్ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బదిలీ సమావేశములో మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ.రమేష్ కుమార్, మునిసిపల్ కమిషనర్ మల్లికార్జున మాట్లాడుతూ పురపాలక సంఘం మెప్మా విభాగంలో దాదాపుగా 3 సంవత్సరాల 6 నెలల టౌన్ ప్రాజెక్టు ఆఫీసర్‌గా డిపిఆర్ఓ క్రిష్టప్ప విధులు నిర్వహించి ఎనలేని సేవలు అందించారన్నారు.

## కొనసాగుతున్న ఇంటర్వ్యూలు ..

**విశాలాంధ్ర-జేఎన్టీయూఏ :** జేఎన్‌టీయూ కెరీర్ అడ్వాన్స్ మెంట్ స్కీమ్ ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య గా అధ్యక్షతన వివిధ విభాగాల అధ్యాపకులకు పదోన్నతికై కెరీర్ అడ్వాన్స్ మెంట్ స్కీం క్రింద ఇంటర్వ్యూలను గవర్నర్ నామినిగా వివిధ బోర్డ్ అఫ్ మెంబర్స్ చైర్మేన్లు వివిధ అనుభవజ్ఞులైన ఆచార్యుల చేత ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈసిఈ, సిఎస్ఈ విభాగం, కెమికల్, మ్యాథ్ మ్యటిక్స్, కెమిస్ట్రీ విభాగం అధ్యాపకులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు.